

## అద్భుతమైన అమరావతి ని చూద్దాం

– ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే: 03 శనివారం సంపుటి: 29 సంచిక: 102

# ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు





(అగ్ని ప్రతినిధి, అమరావతి)

అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా ఢిల్లీ నుండి వాయుసేన విమానం లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర కార్మిక ఫ్యాక్టరీలు బాయిలర్స్ బీమా వైద్యసేవలు శాఖ కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ,బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి,విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ,బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు ,కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ఉత్తర విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి ప్రధాని మోడి ప్రత్యేక చాపర్ లో అమరావతి చేరుకున్నారు.

## పదవతరగతి ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే




- మెరుగైన సౌకర్యాలు, వసతి కల్పన చేశాం
- ఒక్కొక్క విద్యార్థిపై సంవత్సరానికి ప్రభుత్వం రూ 90. వేలు ఖర్చు పెడుతుంది
- ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నాం

2లో

## అమరావతి ఒక నగరం కాదు...ఒక శక్తి





- తెలుగు లో ప్రసంగించి ఆకట్టుకున్న పిఎం మోడీ
- రక్షణ విషయంలో మోడీ వెంటే మేం.. చంద్రబాబు ఉద్ఘాటన
- అమరావతి సభ విజయవంతం

(అగ్ని ప్రతినిధి, అమరావతి): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కేవలం ఒక నగరం కాదు అని, అది ఒక శక్తి అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ అమరావతి ఒక ఆధునిక ఆంధ్రప్రదేశ్ కు చిహ్నం అన్నారు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని భరోసా ఇచ్చారు.అమరావతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన మోడీకి జనం కేకలతో మద్దతు పలికారు.

2లో

## అద్భుతమైన అమరావతి ని చూద్దాం

**మొదటి పేజి తరువాయి**

(అగ్ని ప్రతినిధి, అమరావతి)వచ్చే ఐదు సంవత్సరాల్లో అద్భుతమైన అమరావతి సాక్షాత్కరమవుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. శుక్రవారం అమరావతి పునః ప్రారంభ సభలో మాట్లాడిన ఆయన దేశ దార్శనిక నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ నేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో అమరావతి నిర్మాణం అత్యంత అద్భుతంగా, అధునాతనంగా నిర్మించడం తధ్యమన్నారు. దేశ సరిహద్దుల విషయంలో మోడీ నిర్ణయానికికట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. హైదరాబాదు నిర్మాణంలో చంద్రబాబు నాయుడు పాత్రను మరువలేరని, అలానే అమరావతి నిర్మాణం ఆయన తోనే సాధ్యమని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## అమరావతి ఒక నగరం కాదు...ఒక శక్తి

**మొదటి పేజి తరువాయి ...**

మోడీ కి వెన్నంటి ఉంటాం.. చంద్రబాబు పాకిస్తాన్ తో యుద్ధం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యూనియన్ తీసుకున్న ఆంధ్రప్రదేశ్ మొత్తం ఆయన వెన్నంటి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతి పునః ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన మోడీకి ఆయన ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పడిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ మోడీ ఏ నిర్ణయం తీసుకున్న దేశ భవిష్యత్తు కోసం ఉంటుందని, ఈ యజ్ఞంలో మేము కూడా భాగస్వామి అవుతామన్నారు. అమరావతి రైతుల కష్టం ఫలించిన రోజు అని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాలుగా అమరావతిని అన్యాయం చేశారని, వచ్చే ఐదేళ్ళలో అమరావతి సుందరమైన, నాణ్యమైన, సాంకేతిక నగరంగా రూపుదిద్దుకుంటుందని స్పష్టం చేశారు. చంద్రబాబు తన ప్రసంగంలో వందేమాతరం, భారత్ మాతా కీ జై అంటూ నినదించారు.దీనికి జనం నుంచి విశేష స్పందన లభించింది.

### వంద పాకిస్థాన్ లను లేపేసే మిసైల్ మన పీఎం మోడీ... మంత్రి లోకేష్

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పాకిస్తాన్ సింహం ముందు కుప్పిగంతులు వేస్తుందని, 100 పాకిస్తాన్లను కూడా లేపేసే మిస్సైల్ మన నరేంద్ర మోడీ అని ఉద్ఘాటించారు. ఆ సింహం నిద్ర లేచిందంటే పాకిస్తాన్ ఖతం కావాల్సిందే అని వ్యాఖ్యానించారు. దేశ భద్రత విషయంలో రాజీ పడకుండా ముందుకు పోదాం అంటూ మద్దతు పలికారు.

## పదవతరగతి ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,పొదిలి(మే 2):కస్తురిభా ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల భవన నిర్మాణానికి శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మేల్యే కందుల నారాయణరెడ్డి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం విని ఆశ్చర్యానికి గురయ్యారు.ఇటీవల వచ్చిన 10 వతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పై పాఠశాల నిర్వహకులను ప్రశ్నించగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం విని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యార్థులకు కావాలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తుందనీ 39శాతం విద్యార్థులు ఏవిధంగా ఫెయిల్ అయ్యారని ప్రశ్నించారు.పాఠశాల నిర్వహకులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తనని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు, అర్హతగల ఉపాధ్యాయులు ఇన్ని కల్పిస్తున్న ఉత్తీర్ణత శాతం పెరగకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉత్తిర్ణతశాతం పెరిగే విధంగా చేయాలని ఆయన కొరారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తు ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు వివరించి కష్టపడి చదవాలని వారికి విజ్ఞప్తి చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి




### – ఎస్ఐ డాక్టర్ రాజమోహన్

అగ్ని న్యూస్,మార్కాపురం(మే 2 ) : జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా, శుక్రవారం మార్కాపురం పట్టణంలోని రాజ్యలక్ష్మి కాలనీ ప్రజలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలు, నూతన ట్రాఫిక్ రూల్స్, మత్తు పదార్థాల వాడకం, అక్రమంగా బెల్ట్ షాపుల నిర్వాహన, సామాజిక రుగ్మతలు,తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని నమ్మించి మోసం చేస్తున్న పరిస్థితులను వివరిస్తూ పట్టణ టు టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ కార్యక్రమం నిర్వహించారు. అందరు కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని, ఎటువంటి వివాదాస్పద గొడవల లో పాల్గొనకుండా ఓర్పు, సహనంతో ఉండాలని సూచిస్తూ,ఎండాకాలంలో రాత్రి సమయాల్లో ఆరుబయట నిద్రిస్తున్నప్పుడు మీ విలువైన వస్తువులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ ప్రజలకు అవగాహన కల్పించారు.

## అంగన్ వాడి కేంద్రాలలో కిశోరి వికాసం కార్యక్రమం







అగ్నిన్యూస్,మార్కాపురం(మే2): పట్టణంలోని కోడ్ నం.46 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిషోరి వికాసం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బడిలో చదువుతున్న,చదువు మానేసిన 11 నుంచి 18 సంవత్సరాల బాల బాలికలకు లైంగిక విద్య గురించి,బాలల హక్కులు రక్షణ చట్టం, ఉన్నతవిద్య నైపుణ్యాలు,కెరీర్ మార్గదర్శకత్వం,కౌమార బాలికల నాయకత్వం, సాధికారత ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు, శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటల ప్రాముఖ్యత, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు వాటి నివారణ, లింగ వివక్షత పట్ల అవగాహన కల్పించుట ద్వారా వారి నైపుణ్యాలు మెరుగుపరచడం, బాల్య వివాహాలను నిర్మూలించుట లక్ష్యంగా మే 2 నుండి జూన్ 10 వ తేదీ వరకు వారంలో ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం అనగా 12 వారాలు ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయనివారు తెలిపారు.ఈ కార్యక్రమం లో మహిళా సంరక్షణ కార్యదర్శి నర్మదా, అంగన్వాడీ కార్యకర్త కే. వి. లక్ష్మి నారాయణమ్మ, ఆయా మాధవి, ఏ ఎన్ యం విజయ, శ్రీలక్ష్మి, ఆర్పి రంగలక్ష్మి, సీత, ధనలక్ష్మి హాజరైనారు.

## కేంద్ర ప్రభుత్వ ఆధార్ అప్డేట్ సెంటర్ ప్రారంభం





అగ్నిన్యూస్,గిద్దలూరు(మే2):పట్టణంలోని రాచర్ల రైల్వే గేట్ సమీపంలో ఉన్న సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిటీ సంస్థ ఆధ్వర్యంలో ఆధార్ సేవ కేంద్రాన్ని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు, నాగభూషణ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఆధార్ అప్డేట్ సెంటర్ లో ఆధార్ కార్డులో ఉన్న పేరు తప్పులను సరి చేసుకోవడంతో పాటు ఫోటో అప్డేట్, వేలిముద్రల అప్డేట్, చిరునామా మార్పులు,డేట్ అఫ్ బర్త్ మార్పులు చేసుకోవచ్చని ఆధార్ సెంటర్ నిర్వాహకులు నాగూర్ తెలిపారు. గిద్దలూరు పరిసర ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశాన్ని ప్రజలకు కల్పించిందని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, నాగభూషణ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల రమేష్ , తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గజ్జలకొండ సెక్టార్ పరిధిలో కిషోర వికాసం సమ్మర్ క్యాంప్ కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(మే2): గజ్జలకొండ సెక్టార్ పరిధిలోని రాయవరం గ్రామం లో శుక్రవారం కిషోర వికాసం సమ్మర్ క్యాంపు మొదటి రోజున మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమావేశం నిర్వహించడం జరిగిందని సెక్టార్ సూపర్వైజర్ పి లలితా సలోమి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గజ్జలకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి చరణ్ తేజ మాట్లాడుతూ కౌమారదశ గురించి వాటి వలన కలిగే లాభనష్టాలపై పోషక విలువల ఆహారం గురించి వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఈఓ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలందరికీ పరిచర్య కార్యక్రమం నిర్వహించి కిషోర వయస్సు లో కలిగే లాభనష్టాలను వివరించారు. ఏపీయం పిచ్చయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, చదువుకోవడం కలిగే లాభాలను వివరించారు. ఈ సమావేశానికి వెలుగు సిబ్బంది కే.నాగభూషణం, ఎం పి హెచ్ ఎస్ ఎఫ్ టీ విమలమ్మ డబ్ల్యు ఈ ఏ సుస్మిత, బి కావ్య అంగన్వాడి కార్యకర్తలు కే విజయ్ కుమారి శర్మ టీ నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు వి మార్తమ్మ, బాలామణి తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో కిషోరి వికాసం వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం




అగ్నిన్యూస్,మార్కాపురం(మే2):పట్టణంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్లో కిషోర్ వికాసం పేరుతో వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ అధికారి రత్న ప్రసాద్, మార్కాపురం మండల విద్యాశాఖ అధికారి శార్వాణి, ఐసిడిఎస్ సిడిపిఓ సుశీల దేవి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ యూనిసెఫ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మే 2వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 10 నుంచి 18 ఏళ్ల వయస్సు గల బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, సెల్ఫ్ డిఫెన్స్, ఫోక్స్ చట్టం, చిన్న వయస్సులో వివాహాల వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులను కన్వీనర్లుగా నియమించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, శ్రీవిద్య ఇన్స్టిట్యూట్ చైర్మన్ శ్రీధర్, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్లు బాలికలు పాల్గొన్నారు.



## మట్టి నమూనా, భూసార పరీక్ష పై అవగాహన

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే2): మండలంలోని పందివానిపల్లి గ్రామం నందు ఆర్ ఎస్ కే సిబ్బంది, గ్రామ రైతు సోదరులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నమూనాలు సేకరించే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి. శేషారెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పొలంలోని పోషక విలువలను తెలుసుకోవడం వలన పంటకు వాడవలసిన స్థూల, సూక్ష్మ పోషకాలు ఎంత మోతాదులో అవసరమో తెలుసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చునని తెలియజేశారు. నమూనా సేకరించే సమయంలో ముఖ్యంగా చెట్ల క్రింద, గట్ల ప్రక్కన ,కంచెల దగ్గర ,పశువుల ఎరువు, కాలిబాటల దగ్గర నమూనా తీయరాదని,అలాగే చౌడు భూముల్లో నమూనాలను విడిగా తీసి సాధారణ భూమి మట్టితో కలపరాదని తెలిపారు.ప్రతి రైతు గ్రామ రైతు సేవ కేంద్రంలో మట్టి నమూనా పరీక్షించే యాప్ లో నమోదు చేసుకొని తర్వాత పొలంలోని మట్టి నమూనా తీసే ప్రదేశాన్ని రైతుతో పాటు ఫోటో తీసుకోవాలని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు ఆదేశించారు. తర్వాత మట్టి నమూనా తీసే క్రమంలో గతంలో ఆ పొలంలో వేసిన పంట గురించి రాబోయే కాలంలో వేసే పంట గురించి యాప్ లో నమోదు చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతు సోదరులు ఈ భూసార పరీక్షా నమూనాలను సేకరించుటకు సహకరించి మీ భూమి యొక్క పోషక విలువలు తెలుసుకొని మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వేయటం వల్ల సేంద్రియ కర్బనం పంటల ఎదుగుదలకు అవసరమైన నీరు పోషకాలను పట్టించే సామర్థ్యాన్ని పెరుగుతుందని రైతు సోదరులకు వివరించారు. ఈ సంవత్సరం 2025- 26 గాను ఎర్రగొండపాలెం మండలంలో ఉన్న మొత్తం 21 ఆర్ఎస్కే లకి కాను 1169 మట్టి నమూనాలను మండలానికి లక్ష్యంగా కేటాయించారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించు కోవాలని వివరిస్తూ మట్టి నమూనాలను ఎలా తీయాలి, పొలం నందు రైతులకు , గ్రామ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి, ఏఈఓ ఎల్. మాల్యాద్రి రెడ్డి, అన్ని గ్రామాల ఆర్ఎస్కే సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు బహుకరించిన పట్టణ బీసీ సెల్ కన్వీనర్ పిన్నిక శివ యాదవ్



అగ్నిన్యూస్,మార్కాపురం(మే2): పట్టణం లో టిడిపి నాయకులు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక శివ యాదవ్ ఆధ్వర్యంలో 57,58 బ్లాక్ అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు బహూకరించారు.అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ రవి కుమారి మాట్లాడుతూ స్కూల్ కు చిన్న చిన్న సమస్యల కొరత ఉండడంతో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక శివ యాదవ్ ని సంప్రదించగా తన వంతు కుర్చీలు సహాయం చేయడం జరిగింది. అందువలన అంగన్వాడీ స్కూల్ తరుపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.గతంలో కూడా సంప్రదించగా స్పందించడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ స్కూల్ కార్యకర్తలు, ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

## అమరావతి పున ప్రారంభం మహొత్సవానికి తరలి వెళ్లిన తెదేపా నాయకులు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే2): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నాయకత్వంలో అమరావతి పున ప్రారంభం మహొత్సవానికి మండలం పెద్దారవీడు గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టం రామ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టం రామాంజనేయరెడ్డి, పొందుగల వెంకటేశ్వర్ రెడ్డి, కోలగట్ల శివారెడ్డి ,బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి ,గంటన గుర్రప్ప గౌడ్ ,గాజులపల్లి శ్రీను ,దుగ్గం డేనియల్, బొమ్మనబోయిన శంకర్ ,ఆవులమంద బాలకృష్ణ ,చల్ల శ్రీను,కొలిపెర సాయి వాయిరి రామకృష్ణ, మూడమంచి వలరాజు, వేసే పోగు పెద్దన్న, వేసేపోగు జయరావు ,వేసేపోగు గాలయ్య ,వేసపోగు దీపక్, వేసేపోగు పోలయ్య ,వేసేపోగు విజేలు, వేసిపోగు సాల్మన్ రాజు ,వేసేపోగు ఆదాం ,లక్కాకుల మల్లయ్య, యోహాన్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## యువ కేర్ సేవా సైనికుడు మోఘల్ నిజాముద్దీన్ కి జాతీయ స్థాయి అవార్డు




అగ్నిన్యూస్,గిద్దలూరు(మే2): గిద్దలూరు కి చెందిన యువకేర్ వెల్ఫేర్ సొసైటీ సేవా సైనికుడు,యాక్టివ్ మెంబర్ అయిన మొగల్ నిజాముద్దీన్ కిజాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ 2025 అవార్డు ప్రదానం చేశారు.ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ తన ఖాళీ సమయాల్లో యువ కేర్ తరపున చేసిన విశిష్ట సేవలకుగాను తెలంగాణా కు చెందిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ గూడెం వారు 2025 మే 1న హైదరాబాద్లో నిర్వహించిన జాతీయ అవార్డుల వేడుకలో మొగల్ నిజాముద్దీన్ ను ఘనంగా సన్మానించారు.ఈ అవార్డును చీఫ్ గెస్ట్ అశోక్ రెడ్డి ఐ ఏ ఎస్ చేతుల మీదగా మొగల్ నిజాముద్దీన్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు జే బాలం ఫౌండర్, నేషనల్ ప్రెసిడెంట్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్, కల్పనా చౌదరి, ఫౌండర్, ప్రెసిడెంట్ కొల్లి ఫౌండేషన్ వారు పాల్గొన్నారు.ఇప్పటి వరకు మొగల్ నిజాముద్దీన్ 19 సార్లు రక్తదానం, ప్లేట్‌లెట్లు దానం చేయడంతో పాటుగా కోవిడ్ సమయంలో యువకేర్ నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.తాను చూసిన ప్రతి సమస్యను యువకేర్ ప్రతినిధిగా స్వయంగా స్పందించి, సహాయం చేయడానికి ముందుండే ప్రయత్నం చేశారు.ఈ సేవా కార్యక్రమాలన్నీ యువకేర్ యొక్క ప్రధాన లక్ష్యాన్ని ప్రతిబింబి స్తున్నాయి. ప్రతి భారతీయ పౌరుడు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండి నిజాముద్దీన్ లా తన పరిసరాలలోని సమస్యల పట్ల స్పందించి సహాయపడ గలగాలి. యువకేర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ అరీఫుద్ధిన్ మాట్లాడుతూ మా సేవా సైనికుడు మొగల్ నిజాముద్దీన్ కి లభించిన ఈ జాతీయ పురస్కారం యావత్ సమాజానికి ఒక ప్రేరణగా నిలుస్తుందన్నారు.ఇది మాకు గర్వకారణం మాత్రమే కాదు, మరింత సేవా కార్యక్రమాలకు ఉత్సాహాన్ని కలిగించే గౌరవం కూడా అని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని పురస్కరించుకొని మొగల్ నిజాముద్దీన్ కియువకేర్ కుటుంబం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## హలో టిడిపి చలో అమరావతి-2.0




### బయలుదేరిన మండల టిడిపి నాయకులు..

అగ్నిన్యూస్,పెద్దారవీడు(మే2): రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం 2.0 భాగంగా శుక్రవారం కార్యక్రమంకు యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు నుండి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు బయలుదేరారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నాయకత్వంలో పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సులు, కార్లు, వాహనాలు మార్గ మధ్యలో కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలికలు గుమ్మ గంగరాజు, మండల నాయకులు కొండ గురవయ్య,ఆనెకాళ్ళ శ్రీనివాస రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## జన గణన, కుల గణనను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది



- తీవ్రవాదుల దాడి జరిగి 10 రోజులైనా ఒక్క తీవ్రవాదిని పట్టుకోని మోదీ సర్కార్
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

అగ్నిన్యూస్,పొదిలి(మే2): కేంద్ర ఎన్డీఏ సర్కార్ నిన్న కేంద్ర మంత్రిమండలి సమావేశం జనగణ తో పాటు కులగనన కు అనుమతిస్తూ తీర్మానించడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గత 11 సంవత్సరాలుగా జనగణతో పాటు కుల గణన చేపట్టాలని మోదీ ప్రభుత్వాన్ని పలు పర్యాయాలు పార్ల మెంట్లో, రాజ్యసభలో,లోక్సభలో ఇంటా, బయట ప్రశ్నించి ఒత్తిడి తెచ్చిన మిన్న కుండి ఒకపక్క కాశ్మీర్, పహల్గాం లాంటి దుర్ఘటన జరిగిన నేపథ్యంలో పాకిస్తాన్ కి గట్టిగా బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇలాంటి ప్రకటన చేయడం దేశ ప్రజల దృష్టిని మరలించడమే!, రానున్న 6.నెలల్లో జరగనున్న బీహార్, ఉత్తరప్రదేశ్ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి రాజకీయ అవసరాల కోసం తీసుకున్న రాజకీయ ఎత్తు గడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు.ఏది ఏమైనా ప్రధాని మోడీ కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకు ఇలాంటి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు.దేశంలో దాదాపు 142 కోట్ల మంది జనాభా ఉన్నారని దాదాపు 30 కోట్ల పైగా నివాసిత గృహాలు ఉన్నాయనీ సైదా అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నిష్పక్షపాతంగా జనగణతో పాటు కులగన, సామాజిక ,ఆర్థిక పరిస్థితులపై పూర్తిస్థాయిలో గణాంకం చేపట్టాలని ఆయన అన్నారు.రానున్న బీహార్ రాష్ట్ర ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని బిజెపి, మోడీ ప్రభుత్వం ఇంత తొందరగా నిర్ణయం తీసుకున్నదనిబీహార్ లో దాదాపు 13 కోట్ల మంది జనాభా ఉన్నారని దాదాపు 10 కోట్ల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెంది న సుమారు 68 శాతం మంది వివిధ వెనుకబడిన వర్గాల వారు ఉన్నారు. వారి ఓట్లు రాబట్టుకునేందుకు బిజెపి, మోడీ ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేస్తుందని సైదా నిశితంగా విమర్శించారు. మరో సంవత్సర కాలంలో ఉత్తర ప్రదేశ్ లో కూడా ఎన్నికల ఉన్నాయని అక్కడ కూడా బిజెపి పార్టీ కి గండి పదుతుందనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని సైదా అన్నారు.ఏది ఏమైనా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తోనే మోడీ, అమిత్ షా ద్వయం దిగొచ్చారనీ సైదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారంగా తెలంగాణలో, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాలు జనగణ తో పాటు కులగనన చేపట్టిందని సైదా అన్నారు.

## మోడీ సభకు బయలుదేరిన పామూరు నాయకులు




అగ్ని న్యూస్,పామూరు (మే 2) : అమరావతి లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు పాల్గొననున్న బహిరంగ సభకు జిల్లా నలు మూలల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. పామూరు నుంచి నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి కె.రమణయ్య నాయకత్వం లో ప్రత్యేక బస్సుల్లో బయలు దేరి వెళ్లారు.ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ రాజధాని అమరావతి పునర్నిర్మాణం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వస్తుండడం ఆనందకరమైన విషయం అని అన్నారు. ఎన్డీఏ హయాంలో నూతన రాజధాని పూర్తి అవుతుంది అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అమరావతి తరలివెళ్లిన వారిలో మండల పార్టీ బీజేపీ అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీను, కార్యదర్శి సింగరాజు శివకృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వెంకట చరణ్, నాయకులు విజయకుమార్ ఆచారి,పాడే అరవింద్ తదితరులు ఉన్నారు.



## అమరావతి కి బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 2) : ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమానికి  ప్రధాని నరేంద్ర మోడీ నేడు విజయవాడ కు వస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మార్కాపురం అసెంబ్లీ నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్ళారు. విజయవాడ కి వెళుతున్న వాహనాలను మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ దేశ అభివృద్ధి అయినా రాష్ట్ర అభివృద్ధి అయినా ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముస్లిం మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా,బిజెపి పట్టణ అధ్యక్షులు పి ఆంజనేయులు, కేకే మెట్ల మండలం నాయకులు కే శ్రీనివాస్ చౌదరి,కార్యదర్శి జి సతీష్ కుమార్ ,మండ్ల శివప్రసాద్, డి.శీను, కరీం బాష, ఎం ప్రసాద్, నాగరాజు తదితరులు ఉన్నారు.



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి అప్పగించిన రాచర్ల ఎస్ఐ

అగ్నిన్యూస్,గిద్దలూరు(మే2): రాచర్ల మండలంలోని అనుమలవీడు గ్రామానికి చెందిన కె.అనూఫ్ ఇటీవల రాచర్ల వస్తు మధ్య మార్గంలో విలువైన తన సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. సదరు విషయాన్ని రాచర్ల పోలీస్ స్టేషన్ లో తెలుపగా, ఎస్సై కోటేశ్వరరావు సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి రావటంతో బాధితుడు రాచర్ల ఎస్సై కోటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరావతి పునఃప్రారంభ సభ విజయవంతం



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే2): దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిలో నిర్వహించబడిన పునః ప్రారంభ సభ అఖండ విజయవంతంగా ముగిసింది. ఈ మహా సభలో గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం గర్వకారణమని శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)